# One Health Work shop At AIIMS Bibinagar

ప్రతి అక్షరం ప్రజల పక్షం
తెలంగాణ చేతనం
తెలుగు దినపత్రిక

## "వన్ హెల్త్" వర్క్‌షాప్– ఎయిమ్స్ బీబీనగర్‌లో నిర్వహణ



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10 (తెలంగాణ చేతనం)**

ఎయిమ్స్ బీబీనగర్ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో "వన్ హెల్త్" (వన్ హెల్త్) అనే అంశంపై ఒక రోజు ప్రత్యేక వర్క్‌షాప్ శుక్రవారం నిర్వహించారు. మానవ, జంతు పర్యావరణ ఆరోగ్యాల పరస్పర సంబంధంపై అవగాహన కల్పించడం, రోగాల నివారణ, నియంత్రణలో సమిష్టి వ్యూహాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవంలో డా. రాహుల్ నరంగ్, ప్రొఫెసర్, హెడ్, మైక్రోబయాలజీ విభాగం, "వన్ హెల్త్" కాన్సెప్ట్ యొక్క ప్రత్యేకతలు తెలియజేశారు. అనంతరం డా. మౌనికా రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ విభాగం, "పెడియాట్రిషన్ పర్స్పెక్టివ్ ఆన్ అవుట్‌బ్రేక్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై ప్రసంగిస్తూ, రోగాల వ్యాప్తి సమయంలో మల్టీడిసిప్లినరీ విధానం అవసరాన్ని వివరించారు. అనంతరం డా. దీపక్ రావూల్ (ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఐసీఏఆర్) "జూనోటిక్ రోగాలపై వన్ హెల్త్ దృష్టికోణం" పై, డా. విశాఖ జైన్ (అదనపు ప్రొఫెసర్, హెడ్, మెడిసిన్ విభాగం) "ఫ్రంట్‌లైన్ ఫిజీషియన్ రోల్: బెడ్‌సైడ్ నుండి పబ్లిక్ హెల్త్ యాక్షన్ వరకు" పై, డా. జ్యోత్స్న (స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, యు ఎస్ డి పి) "పాండమిక్ ఇన్నోవేషన్స్ అండ్ వన్ హెల్త్ స్ట్రాటజీస్" అంశాలపై మాట్లాడారు. ప్రత్యేక సెషన్‌లో డా. రుద్రేష్ ఎస్.ఎం., అదనపు ప్రొఫెసర్, మైక్రోబయాలజీ విభాగం "సీక్వెన్సింగ్" పై, డా. లక్ష్మి జ్యోతి టి., అదనపు ప్రొఫెసర్, "జూ హెల్త్ వర్కర్స్‌లో వన్ హెల్త్ అప్రోచ్" పై ప్రెజెంటేషన్లు ఇవ్వగా వి. శ్రీనివాసన్, ఎం. సంతోష్ శేఖర్, నర్సింగ్ ఆఫీసర్లు "పీ పీ ఈ ట్రిపుల్ లేయర్ ప్యాకింగ్" పై హ్యాండ్స్–ఆన్ ట్రైనింగ్ అందించారు. పాల్గొన్నవారిలో ఉత్సాహం పెంచేందుకు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. వాలెడిక్టరీ సెషన్‌లో డా. ఆర్. శ్యామల, అదనపు ప్రొఫెసర్, మైక్రోబయాలజీ విభాగం, పాల్గొన్న వారి అభిప్రాయాలను సేకరించి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

వర్క్‌షాప్‌కి ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్‌గా ప్రొఫెసర్ డా. రాహుల్ నరంగ్, ఆర్గనైజింగ్ కమిటీలో డా. లక్ష్మి జ్యోతి టి, డా. రుద్రేష్ ఎస్.ఎం, డా. ఆర్. శ్యామల, డా. రాజా ఎస్, మరియు డా. రాహుల్ గార్గ్ సభ్యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహణలో మైక్రోబయాలజీ విభాగం అధ్యాపక బృందం కీలక పాత్ర పోషించగా, వివిధ విభాగాల అధ్యాపకులు, పీజీ యూజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఈనాడు
epaper.eenadu.net

## ఎయిమ్స్‌లో 'వన్ హెల్త్'పై సెమినార్

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో 'వన్ హెల్త్' అంశంపై శుక్రవారం కార్యశాల నిర్వహించారు. మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్యం మధ్య పరస్పర సంబంధం గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ఉద్దేశమని ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ అన్నారు. వ్యాధి నివారణ, నియంత్రణ కోసం సహకార వ్యూహాలను వివరించారు. మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ రాహుల్ నారంగ్ వన్ హెల్త్ కాన్సెప్ట్ పరిచయంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. పిడియాట్రిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మౌనికారెడ్డి వ్యాధి వ్యాప్తి నిర్వహణ గురించి పిడియాట్రిషియన్ దృక్పథంపై ప్రసంగించారు. వన్ హెల్త్ చొరవను బలోపేతం చేయడానికి ఇంటర్ [illegible] ప్రాముఖ్యతపై బలమైన సందేశంతో



'వన్ హెల్త్'పై నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, అదనపు ప్రొఫెసర్లు, డాక్టర్లు

కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీ జ్యోతి, ఎస్ఎం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ రుద్రేష్, వివిధ విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు, పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వన్ హెల్త్ పై వర్క్‌షాప్

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో వన్ హెల్త్(ఒక ఆరోగ్యం) అనే అంశంపై శుక్రవారం వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ, జంతు పర్యావరణ ఆరోగ్యం మధ్య ఉండే పరస్పర సంబంధంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాహుల్ నారంగ్, మౌనిక రెడ్డి, దీపక్‌రాహుల్, జోత్స్న, విశాఖజైన్, రుద్రేష్, లక్ష్మీజ్యోతి, శ్యామల పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో పాల్గొన్న వైద్యులు

11/10/2025 | Yadadri District | Page : 9
Source : https://epaper.sakshi.com/